# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.19-11-2017.**

**<u>పడవమునక ప్రమాద ఘటనకు కారకులైన డ్రైవర్‌తోపాటు మరో ఇద్దరు నిందితుల అరెస్టు</u>**

ది. 12.11.17న సాయంత్రం సుమారు 5.15 గం॥లకు ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద కృష్ణానదిలో రివర్‌బోటింగ్ మరియు ఎడ్వంచర్స్‌కు చెందిన పడవ తిరగబడి, పడవలో ప్రయాణిస్తున్న 41 మంది ప్రయాణీకుల్లో 21 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. జరిగిన ప్రమాద ఘటన అత్యంత విషాదకరం.

బోటుమునక ప్రమాదం సమాచారం అందిన వెంటనే స్పందించిన విజయవాడ నగర పోలీస్ శాఖ సంఘటనా ప్రదేశానికి క్షణాల్లో చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొనడం జరిగింది. అలాగే మృతి చెందిన వారి వివరాలు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం, ఆలస్యం కాకుండా అర్ధరాత్రి సమయంలో పోస్టుమార్టం నిర్వహించేందుకు చర్యలు తీసుకుని మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించడంతో పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు మరియు సమీపంలో ఉన్న పల్లెకారుల సహకారంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.

ఈ దారుణమైన ప్రమాదానికి కారణమైన వారందరిపై విజయవాడ నగర పోలీస్ శాఖ క్రిమినల్ కేసులు నమోదు చేసి, అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టి, ఏడుగురు నిందితులైన 1) శేషం మోదా కొండలరావు, 2) నీలం శేషగిరిరావు, 3) మాచవరపు మనోజ్‌కుమార్ అలియాస్ చిట్టి, 4) వింజమూరి విజయసారథి, 5) గెదెల శ్రీను మరియు 6) బోటును నడిపిన వ్యక్తుల్లో ఒకరైన భైరవ స్వామి మరియు 7) శ్రీమతి గెదెల లక్ష్మీలను ది.15.11.2017వ తేది అరెస్ట్ చేయడం జరిగింది.

పైవారితో పాటుగా ప్రదానంగా ఈ బోటు ప్రమాదం జరిగిన సమయంలో ప్రమాదానికి కారకులై సంగటనా స్థలం నుండి పారిపోయిన బోట్ డ్రైవర్ అయిన కాకినాడుకు చెందిన గెదెల సూరిబాబు (52) మరియు స్పీడ్ బోట్ మార్కెటింగ్‌గా పని చేస్తున్న భవానీపురానికి చెందిన తాడేలా రామారావు (58), టికెట్స్ సేల్స్‌గా పని చేసిన గుంటూరు, ఉండవల్లికి చెందిన పురుసు హర్షవర్ధన్ రెడ్డి (21) లను ది.19.11.2017వ తేది అరెస్టు చేయడం జరిగిది.

--x--